ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
12-07-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 317 | పేజీలు : 8 | వెల : 4
JB జయభేరి



2 లో

## రైతులకు న్యాయం చేస్తాం

- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తైతే ప్రతి ఎకరాకు సాగునీరు
- టెండర్లు పిలిచి త్వరలోనే పోలవరం ఎడమ కాల్వ పనులు
- రూ. 800 కోట్లతో మొదటి దశ..
- 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు
- నదులను అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవు ఉండదు
- భగవంతుడు ఇచ్చిన శక్తితో మీ రుణం తీర్చుకుంటా
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా
- అసమర్థతో మూడు షుగర్ ఫ్యాక్టరీలు మూత...
- అధికారులు కార్పెట్ కల్చర్ మానుకోవాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**జయభేరి, అనకాపల్లి :**

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తైతే ఉత్తరాంధ్రలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సుజల స్రవంతిని పూర్తి చేస్తే ఉత్తరాంధ్ర ప్రాంతమంతా అభివృద్ధి చెందు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. సుజల స్రవంతి పనుల్లో టీడీపీ హయాంలో చేసిన పనులు తప్ప గత ప్రభుత్వంలో ఒక్క ముందడుగు పడలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఒక్క ఇంచు కూడా పని ముందుకు కదల్లేదన్నారు. ఐదేళ్లలో ఎక్కడైనా తట్ట మట్టి వేశారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఉత్తరాంధ్రలో చంద్రబాబు నాయుడు పర్యటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం దార్లపూడి వద్ద గురువారం పోలవరం ఎడమ కాల్వను పరిశీలించారు.



## ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల రుణమాఫీ



2 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు శుభవార్త అందించారు. రైతు రుణమాఫీపై ఆయన కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని రేవంత్ రెడ్డి మరోసారి రైతులకు ధీమా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఇదేమాట చెబుతున్నానని, రైతులకు రుణమాఫీ పూర్తి చేసే వరకు ఇదే మాట మీద ఉంటానని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం రైతు రుణమాఫీ అమలు కోసం అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. ఇక రైతుల రుణాలు మాఫీ చేయడానికి రోజులే మిగిలుందని రోజుల వ్యవధిలోనే ఇది జరిగిపోతుందని ఆయన తెలిపారు. అలాగే రుణమాఫీ కోసం 32 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందులో రూ. 10 వేల కోట్లను సిద్ధం చేశామని ఆయన ట్విట్టర్ వేదికగా తెలిపారు.




## బోగస్‌ల ఏరివేతకు.. ఆధార్ ఈకెవైసి

**జయభేరి, న్యూఢిల్లీ జూలై 11:**

ఎల్ పిజి కస్టమర్లలో బోగస్ వినియోగదారుల ఏరి వేతకు ఆధార్ ఆధారిత ఈకెవైసి నిర్వహిస్తున్నామని ఆయిల్ మినిస్టర్ హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. చాలా మంది బోగస్ వినియోగదారులు తమ పేరిట వంట గ్యాస్ ను బుక్ చేసుకున్నా అది కమర్షియల్ దుకాణాలకు మళ్లించడం జరుగుతోందని వివరించారు. ఇంటికి వాడే ఎల్ పిజి 14.2 కిలోల సిలిండర్ ధర రూ. 803(కేజికి రూ. 56.5 చొప్పున) కాగా, హోటళ్లు, రెస్టారెంట్ లు వాడే 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1646(కిలోకి రూ. 86.3 చొప్పున) గా ఉంది. ఇప్పుడు బోగస్ వినియోగదారులకు ఆధార్ అనుసంధానిత ఈకెవైసి తప్పనిసరి అని మంత్రి హర్దీప్ సింగ్ పూరి 'ఎక్స్' పోస్ట్ లో పెట్టారు. ఇక ఎనిమిది నెలలో ఈ ప్రక్రియ జరిగిపోతుంది.చమురు మంత్రిత్వ శాఖ పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ విభాగం ప్రకారం ఇండియాలో 32.64 కోట్ల ఎల్ పిజి వినియోగదారులు క్రియాశీలంగా ఉన్నారు.



2 లో

## చీకటి ఒప్పందాలతో రూ.1200 కోట్ల కుంభకోణం

- సమైక్య పాలనలో ఆరోపణలు ఎదుర్కొన్న కాంట్రాక్టర్లకే పెద్దపీట
- చీకటి జీవోలతో సర్కాను నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేంద్రం అమృత్ స్కీమ్ లో రూ. 3 వేల కోట్ల కాంట్రాక్టర్ల లో అవినీతి
- సీఎం జిల్లాలోనే మేఘ కృష్ణా రెడ్డికి రూ. 11 వందల కోట్ల కాంటాక్ట్స్
- మేఘ తో తెలంగాణ సొమ్ము కక్కిస్తాను అని చెప్పిన రేవంత్ రెడ్డి
- మళ్లీ మేఘా కే కాంట్రాక్ట్ ఇవ్వడం వెనుకున్న మతలబు ఏమిటి?
- మేఘ కృష్ణ రెడ్డి కి మీకున్న సంబంధం ఎంటి?
- నిధుల్లో జరిగిన అవినీతి పై ఈడి,సిబిఐ ఎంక్వైరీ చేపట్టాలి
- బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



## ఐఏఎస్ అంటూ మోసం.. 2 కోట్ల వరకట్నం

**జయభేరి, హైదరాబాద్, జూలై 11:**

ఈ మధ్యకాలంలో మోసం చేసి వివాహాలు చేసుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఖిలాడి లేడీలు ఈ తరహా వివాహాలను చేసుకుంటున్న వ్యవహారం ఈ మధ్య కాలంలో ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. అమ్మాయిలను మోసం చేస్తున్న అబ్బాయిల సంఖ్య కూడా తక్కువేమీ కాదు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు నిర్వహిస్తున్నామని చెప్పి భారీ మొత్తంలో కట్న కానుకలు తీసుకుని మోసం చేస్తున్న కేసులు అనేకం వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఇటువంటి కేసు మరొకటి వెలుగు చూసింది. తానో ఐఏఎస్ ఆఫీసర్ ని అంటూ యువతిని బురిడీ కొట్టించి వివాహం చేసుకున్న ఓ ప్రబుద్ధుడు.. ఆమె వద్ద నుంచి రెండు కోట్ల రూపాయలు వసూలు చేయడంతోపాటు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మేడ్చల్ జిల్లా జీడిమెట్ల లోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రాజలింగాలకు చెందిన నల్లమోతు సందీప్ కుమార్ (38) కర్ణాటక ఐఏఎస్ కేడర్ లో ఎంపికైనట్లు 2016లో ఊరంతా గొప్పగా చెప్పుకున్నాడు. తానో ఐఏఎస్ ఆఫీసర్ ను అంటూ ఓ మాట్రిమోనీలో వివరాలు కూడా నమోదు చేశాడు. ఈ వివరాలను చూసిన బెల్జియంలో ఉద్యోగం చేస్తున్న ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన అరిమిల్లి శ్రావణి (34) కుటుంబీకులు అతడిని సంప్రదించారు. తమ కుమార్తె గురించి చెప్పడంతో పాటు వివాహాన్ని కుదుర్చుకున్నారు. వివాహ సమయంలో రూ.50 లక్షల రూపాయల కట్నంతోపాటు ఇతర లాంఛనాలు

...మిగతాది 2 లో

## నిధుల కోసం భూములు తాకట్టా..?

...మిగతాది 2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## రూ.1200 కోట్ల కుంభకోణం

రాష్ట్ర ప్రభుత్వం జీవోలను పబ్లిక్ డొమైన్ లో పెట్టకుండా చీకటి ఒప్పందాలతో కాంట్రాక్టర్లకు దోచిపెడుతోందని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గురువారం శాసనసభ ఆవరణలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ లో రహస్య జీవోలతో సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి మేఘా కృష్ణారెడ్డికి రూ.1100 కోట్ల కాంట్రాక్ట్ పనులు ఇచ్చారని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకొని జీవోలు తెచ్చి బలవంతపు వసూళ్లు చేస్తుందని అన్నారు. కేంద్రం నుంచి అమృత్ స్కీమ్ లో రూ. 3 వేల కోట్ల కాంట్రాక్టర్ల లో అవినీతి కి పాల్పడ్డారని ఆరోపించారు. దీన్ని మూడుగా డివైడ్ చేసి వెయ్యి కోట్లకు ఒక్కరిగా కాంట్రాక్టు ఇచ్చారన్నారు.. మేఘా కృష్ణారెడ్డికి రూ. 11 వందల కోట్ల ప్రాజెక్ట్ ఇచ్చారని తెలిపారు.ఎక్సైజ్ కుంభకోణంలో ఉన్న రేవంత్ బామ్మర్ది సృజన్ అనే వ్యక్తికి చెందిన శోధ కంపెనీకి రూ. 400 వందల కోట్ల కాంట్రాక్టర్ ఇచ్చారని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రూ. 600 కోట్లతో పూర్తి అయ్యే ప్రాజెక్ట్ ను వెయ్యి కోట్లకు ఇచ్చినట్లు చెప్పారు. 30 నుంచి 35 శాతం తక్కువకు పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అంటే ఇష్టం వచ్చినట్టు ఎస్టిమేట్ పొంచి కాంటాక్ట్స్ ఇస్తున్నారని ధ్వజమెత్తారు. మొత్తం కలిపి రూ.1200 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఏ ఒక్క జీవో ను కూడా ఎందుకు పబ్లిక్ డొమైన్ లో పెట్టడం లేదని ప్రశ్నించారు.మేఘా కృష్ణారెడ్డి మీద కాళేశ్వరం ఎంక్వైరీ రుగుతుంది కదా? ఆయన మీద జ్యుడీషియల్ ఎంక్వైరీ నడుస్తుందని అన్నారు.అలాంటప్పుడు ఆయన కంపెనీ నీ బ్లాక్ చేయకుండా కాంట్రాక్టు ఎలా ఇచ్చారు? అని మండిపడ్డారుమేఘా కృష్ణారెడ్డితో తెలంగాణ సొమ్ము కక్కిస్తాను చెప్పిన రేవంత్ రెడ్డి... మళ్ళీ ఆయనకు కాంట్రాక్ట్ ఇవ్వడం వెనకున్న మతలబు ఏమిటి? అని అనుమానం వ్యక్తం చేశారు. మేఘా కృష్ణారెడ్డికి మీకున్న సంబంధం ఏంటని ప్రశ్నించారు.ఇక కరీంనగర్ లో సీఎం తమ్ముడు పార్టనర్ అని చెప్తున్నారని చెప్పారు. రాబోయే కొడంగల్ టెండర్లలో కూడా మేఘా కు పెద్దపీట వెయ్యబోతున్నారని అన్నారు. దీనికి ఎస్టిమేట్ ప్రయివేట్ ఇంజనీర్లు తో వేయించుకుంటున్నారని తెలిపారు. తాను అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నిధుల్లో జరిగిన అవినీతి పై ఈడి,సిబిఐ ఎంక్వైరీ కొరతామని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

## నిధుల కోసం భూములు తాకట్టా..?



రాష్ట్ర ఆర్థిక రంగాన్ని సరిగ్గా నడపడం చేతకాని రేవంత్ సరార్, ఇప్పుడు నిధుల సమీకరణ కోసం ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ పరిశ్రమల శాఖకు చెందిన రూ.20 వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు తనఖాపెట్టి రూ.10 వేల కోట్లు సమీకరించాలని భావిస్తున్నట్టు, దీనికి మధ్యవర్తిగా ఒక మర్చంట్ బ్యాంకర్‌ను పెట్టి వారికి రూ.100 కోట్ల కమీషన్ ఇచ్చేందుకు సిద్ధమైనట్టు మీడియాలో వస్తున్న కథనాలను కోట్ చేస్తూ ఆయన బుధవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తెలంగాణ ప్రగతి శాశ్వతంగా కుంటుపడి, కొత్తగా పెట్టుబడులు, పరిశ్రమలు రాక, ఉద్యోగాలు రాక, మన బిడ్డలకు కొలువులు రాకుండా పోయే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కోకాపేట, రాయదుర్గం వంటి ప్రాంతాల్లోనే ఎక్కువగా ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని, అలాంటిచోట 400 ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు తనఖా పెట్టడం అనాలోచిత చర్య అని విమర్శించారు. రాష్ట్రంలో ఏడు నెలలుగా పారిశ్రామికరంగం స్తబ్దుగా మారిందని, కొత్తగా పెట్టుబడులు రావడం లేదని, ఉన్న కంపెనీలు కూడా ప్రోత్సాహం లేక పక్క చూపులు చూస్తున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన భూములను రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెడితే కంపెనీలు ఎలా వస్తాయని, కొత్తగా మన యువతకు ఉద్యోగాలు ఎట్లా వస్తాయని ప్రశ్నించారు.

**చిట్టెలుకలు, బల్లి పడిన టిఫిన్లు...**

పురుగుల అన్నం. నీళ్ల చారు. బల్లిపడిన టిఫిన్లు. చిట్టెలుకలు తిరిగే చట్నీలు' అని రాష్ట్రంలో హాస్టళ్ల దుస్థితిపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ పాలనలో హాస్టళ్లు దయనీయంగా మారాయని ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తంచేశారు. మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలంటే మొత్తానికి కాంగ్రెసోళ్లు వచ్చి పెద్ద మార్పే తెచ్చారు' అని ఎద్దేవా చేశారు. మొన్న భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో కలుషితాహారం తిన్న విద్యార్థి విషాదాంతం, నిన్న కోమటిపల్లి హాస్టల్లో ఉప్మాలో బల్లి పడి 20 మంది విద్యార్థులకు వాంతులు, సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ హాస్టల్‌లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో విద్యార్థుల బెంబేలు' అని సర్కారు హాస్టళ్ల తీరుపై విమర్శలు గుప్పించారు. విషాహారం పెడితే విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు? తల్లిదండ్రులకు భరోసా ఏది? అని ప్రశ్నించారు. హాస్టళ్లల్లో కలుషితాహారం వల్ల పిల్లలు దవాఖానల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. సర్కారు అస్తవ్యస్త విధానాలే ఇందుకు కారణమని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరచి భావి పౌరుల ప్రాణాలకు భరోసా ఇవ్వాలని సూచించారు.

## ఐఏఎస్ అంటూ మోసం..

ఇచ్చి 2018లో ఘనంగా వివాహం జరిపించారు. ఆ తర్వాత కాలంలో అతని వ్యవహారం మెల్లగా బయటపడుతూ వచ్చింది. ఐఏఎస్ ఆఫీసర్ అని చెప్పిన ఆయన విధులకు వెళ్ళకపోవడంతోపాటు చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తూ శ్రావణ్ కి అనుమానాన్ని కలిగించాడు. తాను ఐఏఎస్ ఆఫీసర్ ను కాదన్న విషయం ఇంట్లో తెలిస్తే ఇబ్బందులు వస్తాయని భావించిన సందీప్ కుమార్ మరో కట్టు కథను అల్లాడు. తనకు ఐఏఎస్ అధికారిగా పని చేయడం ఇష్టం లేదని రేడియాలజిస్ట్ గా ఉద్యోగం చేస్తానని భార్యకు చెప్పి నిత్యం విధులకు వెళ్లి వస్తున్నట్లు నమ్మించాడు. ప్రస్తుతం మల్లంపేట గ్రీన్ వ్యాలీ రోడ్డులో నివాసం ఉంటున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు కూడా ఉన్నారు. విధులకు మాత్రమే వెళుతున్న సందీప్ కుమార్ రూపాయి కూడా ఇంటికి ఇవ్వకపోవడంతో భార్య సంపాదనపై ప్రశ్నించింది. సంపాదనంతా ఏదని నిలదీసింది. దీనికి మరో కట్టు కథను అల్లిన సందీప్ కుమార్ వైద్యం ద్వారా తాను రూ.40 కోట్లు ఆర్జించానని, ఆదాయ పన్ను చెల్లించకపోవడంతో అధికారులు బ్యాంకు ఖాతాను సీజ్ చేశారని చెప్పాడు. అవి రావాలంటే రెండు కోట్ల చెల్లించాలి అని చెప్పడంతో భార్య మిత్రుల ద్వారా రెండు కోట్ల రూపాయలను సమకూర్చింది.భర్త సంపాదించిన 40 కోట్ల రూపాయలు మొత్తం వస్తుందన్న ఉద్దేశంతో తెలిసిన వారి దగ్గర నుంచి రెండు కోట్ల రూపాయలు మొత్తాన్ని సమకూర్చి భర్తకు అందించింది. అయితే, సందీప్ కుమార్ భారీ సమకూర్చిన రెండు కోట్ల రూపాయలను తన తండ్రి విజయకుమార్ (70), అమెరికాలో ఉంటున్న సోదరి మోతికూరి లక్ష్మి సాహితి (35) ఖాతాలకు బదిలీ చేశాడు. వివాహ సమయంలో ఇచ్చిన ఆభరణాలను సందీప్ కుమార్ తల్లి మాలతి (59) బ్యాంకులో తనఖా పెట్టి డబ్బు తీసుకుంది. రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన తర్వాత కూడా భర్త తన సంపాదించిన డబ్బులు తీసుకురాకపోవడంతోపాటు రకరకాల కథలు చెబుతుండడంతో భార్యకు అనుమానం వచ్చింది. అతడు గురించి వాకబు చేయడం మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే భర్త ఐఏఎస్ ధ్రువపత్రంతోపాటు రేడియాలజిస్ట్ సర్టిఫికెట్ నకిలీవని శ్రావణి గుర్తించింది. ఇంత జరిగిన తర్వాత కూడా సందీప్ కుమార్ అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేధిస్తుండడంతో ఆమె బాచుపల్లి పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడితోపాటు అతడి తల్లిదండ్రులను అదుపులోకి తీసుకుని బుధవారం న్యాయస్థానంలో హాజరు పరిచారు. మరో నిందితురాలు లక్ష్మి సాహితీ పరారీలో ఉన్నట్లు సిఐ జే ఉపేందర్ వెల్లడించారు.

# రైతులకు న్యాయం చేస్తాం

✍ జయభేరి, అనకాపల్లి :



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం దార్లపూడి వద్ద గురువారం పోలవరం ఎడమ కాల్వను పరిశీలించారు. అంతకుముందు కాల్వ పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చిన సీఎంకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత నాపై ఉంది**

'ఓట్లు వేసి గెలిపించిన వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాల తర్వాత ఎక్కువ ఆదరించిన ప్రాంతం ఉత్తరాంధ్ర. కూటమి అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడానికే ఇక్కడికి వచ్చా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. టీడీపీ జనసేన బీజేపీ కలిసి కూటమిగా వచ్చాయి. అరాచకాలు చేసిన వ్యక్తిని, తప్పులు చేసిన వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారు. రాజకీయాల్లో విర్రవీగితే సరిచేసే శక్తి ప్రజలకే ఉంది. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ఇప్పుడు ప్రజలు గెలిచారు.. రాష్ట్రాన్ని నిలబెట్టడానికి మేము కష్టపడతాం. ఇప్పటికే పోలవరం, అమరావతి, విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశాం. పోలవరంను 72 శాతం నేను పూర్తి చేశాను. ఒక దుర్మార్గుడు వచ్చి డయాఫ్రం వాల్ ను గోదావరిలో కలిపేశారు. కాఫర్ డ్యామ్ లు డ్యామేజ్ అయ్యాయి. 2021 జూన్ కు నీళ్లు రావాల్సి ఉండగా నిర్వీర్యం చేశారు. పోలవరం రాష్ట్రానికి వరం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి పోలవరం ద్వారా గోదావరి నీళ్లు తీసుకొస్తే ప్రతి ఎకరాకు నీరు అందించొచ్చు.. కరువు అనే సమస్య ఉండదు. గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరం పూర్తవ్వడానికి ఆలస్యం అవుతోంది. అందువల్ల పురుషోత్త పట్నం, పుష్కర్ లిఫ్ట్ ద్వారా 2,500 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావొచ్చు. అండర్ పాస్ లకు కూడా టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేస్తాం.' అని సీఎం తెలిపారు.

**నదుల అనుసంధానంతో కరవు నివారణ**

'ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో కుడి కాలువ 214 కి.మీ పూర్తి కావాల్సి ఉంది. మొదటి విడతగా కాలువను 93 కి.మీ పూర్తి చేయడానికి రూ.800 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో లక్ష ఎకరాలకు అనకాపల్లి పరిధిలో నీరందించవచ్చు. ఇప్పుడే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. యాక్షన్ ప్లాన్ తయారు చేశాక మరింత వేగవంతంగా పనులు పూర్తి చేస్తాం. ఉమ్మడి తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల్లో 4 లక్షల ఎకరాలకు పోలవరం కుడి కాల్వ ద్వారా సాగునీరు అందించవచ్చు. 23 టీఎంసీల నీళ్లతో అనకాపల్లి జిల్లాలో ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరందించవచ్చు. రూ.800 కోట్లు ఖర్చు చేసి 93వ కి.మీ వరకు 2.20 లక్షల ఎకరాలకు నీరందించేందుకు మొదటి విడతలో పనులు పూర్తి చేస్తాం. ఈ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంశధార నది దాకా వెళ్తుంది. వంశధారగోదావరికృష్ణాపెన్నా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాం.'' అని సీఎం స్పష్టం చేశారు.

**గత ప్రభుత్వ అసమర్థ కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు మూత**

''ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాకర్టీ రైతులకు కూడా హామీ ఇస్తున్నా.. గత అసమర్థ ప్రభుత్వం కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు పడకేశాయి. ఇక్కడి రైతులకు కూడా న్యాయం జరగాలి.. వారి భాగస్వామ్యంతోనే ఫ్యాక్టరీలు నడవాలి. రైతులకు న్యాయం చేస్తాం. శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తాం. నేను కష్టపడతాను.. సంపద సృష్టించి ఆదాయం పెంచి పేదలకు పంచుతాం. మీకు వెసులుబాటు ఇవ్వాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది. దేశంలో ఎక్కడా ఇవ్వని విజయాన్ని ఏపీ ప్రజలు ఎన్డీయేకు ఇచ్చారు. ఇది చారిత్రక విజయం. 95 వేల మెజారిటీతో అభ్యర్థులను గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడం మా బాధ్యత. దొంగ మాటలు చెప్పేవాళ్ల మాటలు నమ్మి బజారులో తిరగనిస్తే బతుకులు ఏమవుతాయో ఆలోచించాలి.'' అని సీఎం పిలుపునిచ్చారు

**విశాఖ స్టీల్ ప్లాంట్ పై తప్పుడు ప్రచారం**

''విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఏ విధంగా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నాం.. కానీ ఒక పనికి మాలిన పార్టీ ఉంది.. ఆ పార్టీ నేతల పొట్ట నిండా అబద్ధాలే. వారికి కల వచ్చిందంటా...అమ్మడానికి నేను ఒప్పుకున్నానంట. తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక విశాఖ ఉక్కు. ''విశాఖ ఉక్కుఆంధ్రుల హక్కు'' అని పోరాడి ఫ్యాక్టరీని సాధించుకున్నాం. నాడు ప్రైవేట్ పరం చేస్తామని ప్రతిపాదనలు వచ్చినప్పుడు నేను పోరాడి అడ్డుకున్నా. కేంద్రం నుండి ఆర్థిక సాయం కూడా తీసుకొచ్చాం. స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునే బాధ్యత మాదే. అబద్ధాలు చెప్పే వారి మాటలు ఖండిస్తూ వాస్తవాలు చెప్పాలి. కరుడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచేశారు..వీళ్లను వదలిపెట్టను. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేస్తా.'' అని సీఎం చంద్రబాబు అన్నారు.

జగన్ అనే భూతాన్ని భూ స్థాపితం చేయాల్సింది ప్రజలే ''సూపర్6 హామీలు కూడా త్వరలో అమలు చేస్తాం.. ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం. 30 రోజులు కూడా కాలేదు.. అయినా చెప్పినమాట ప్రకారం పింఛన్ ను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచాం. మూడు నెలల బకాయిలు కలిపి రూ.7 వేలు ఒకేసారి అందించాం. దేశంలోనే ఇదొక చారిత్రాత్మక ఘట్టం. మొదటి సంతకం డీఎస్సీపైనే పెట్టి 16,347 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపాం. మీ భూములు కొట్టేసేందుకు తెచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను కూడా రద్దు చేశాం. 183 అన్న క్యాంటీన్లను ఆగస్టు 15 నుండి ప్రారంభించబోతున్నాం. పేదవాడికి అన్నం పెడితే సహించలేని మనస్తత్వం గత ప్రభుత్వానిది. పెట్టుబడిదారులతో మాట్లాడుతుంటే, మీ రాష్ట్రంలో భూతం ఉంది...అది లేస్తే ఏమవుతుందోనని అన్నారు. ఆ భూతానికి భూత వైద్యం చేసి శాశ్వతంగా భూ స్థాపితం చేసే బాధ్యత ప్రజలకే అప్పజెప్పామని వారితో చెప్పా. ఆ భూతాన్ని కంట్రోల్ చేసే వైద్యులు ప్రజలే.'' అని అన్నారు.

**కార్పెట్ కల్చర్ అధికారులు వీడాలి**

''ప్రజల ఆదాయం పెంచే మార్గం చూస్తాం. స్కిల్ గణన చేసి యువతలో నైపుణ్యం పెంచేందుకు శ్రీకారం చుట్టబోతున్నాం. ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పి అందిస్తున్నాం. నేను, పవన్ కళ్యాణ్, మోదీ చెప్పిన మాటలను ప్రజలు నమ్మి విశ్వసించారు. నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేస్తాం. సచివాలయ సిబ్బందితో ఒకే రోజు పింఛన్లు అందించాం...కానీ నాటి ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ సాధ్యం కాదని చెప్పింది. పెంచిన పింఛన్లు ఇస్తూనే ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందించాం. మాపై అభిమానం అనే పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. ప్రజలు కూడా నేతలకు సహకరించాలి. మీ శ్రేయస్సే మా అభిమతం. నవ్వినా కొట్టే వ్యక్తి మొన్నటిదాకా పాలించారు. మీరంతా సంతోషంగా ఉండాలి.. మీ సంతోషం కోసం మేము పని చేస్తాం. గత ముఖ్యమంత్రి ఎక్కడికైనా వస్తే చెట్లు నరికి, పరదాలు కట్టి, షాపులు మూయించేవారు. ఇక్కడ అధికారులు కార్పెట్లు వేశారు.. ఇక్కడికి రాజులు రాలేదు ప్రజలకు సేవ చేయడానికి వచ్చాం. ఈ కార్పెట్ కల్చర్ అధికారులు వదలాలి. అందరం మట్టిలోనే పుట్టాం.. చనిపోయినా మట్టిలోకే పోతాం. ఆడంబరాలు అవసరం లేదు.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తే చాలు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తాం.'' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# రుణమాఫీ అడుగులు

## ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల రుణమాఫీ

✍ జయభేరి, హైదరాబాద్, జూలై 11:




రైతు రుణమాఫీ... దీని కోసం తెలంగాణ రైతులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి చూపిస్తామని లోక్‌సభ ఎన్నికల ముందు సవాల్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. 2లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారు. అన్నట్టుగానే వేగంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. వచ్చే వారం నుంచే పంట రుణమాఫీ ప్రారంభం చాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఇందు కోసం అవసరమైన నిధులను సమకూర్చుకుంటోంది. రెండు రోజుల్లోనే రుణమాఫీకి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పటికే... పంట రుణమాఫీకి సంబంధించి... మార్గదర్శకాలను అధికారులు సిద్ధం చేశారు. ఆ ఫైల్ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టేబుల్‌పైకి వెళ్లింది. ఒకటి, రెండు రోజుల్లో మార్గదర్శకాలకు ఆమోద్రముద్ర పడుతుంది.

తెలంగాణ రైతులకు రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాల్సి ఉంది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఆ సమయంలో తీసుకున్న 2లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేసేందుకు... సుమారు 31 వేల కోట్లు అవసరమవుతాయని కూడా... కేబినెట్ ప్రాథమికంగా అంచనా వేసింది. దీంతో.. నిధుల సమీకరణను వేగవంతం చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే 10వేల కోట్ల రూపాయల వరకు సమకూర్చుకున్నట్టు తెలుస్తోంది. మిగతా 21 వేల కోట్ల రూపాయలు సేకరించేందుకు మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్‌లో 4వేల కోట్లు, మేలో 4వేల కోట్లు, జూన్‌లో 5వేల కోట్ల రూపాయల చొప్పున మార్కెట్ రుణాలను సేకరించారు.

జులై, ఆగస్టు నెలల్లో తీసుకునే మార్కెట్ రుణాల్లోనూ కొన్ని నిధులను రుణమాఫీకి మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జులైలో 6వేల 500 కోట్లు.. ఆగస్టు నెలలో 5వేల కోట్లు రుణం తీసుకోవాలని భావిస్తోంది. అలాగే... హైదరాబాద్ చుట్టుపక్క లున్న ప్రభుత్వ భూములను ప్రైవేట్ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి... రుణాలు తీసుకోవాలని కూడా ఆలోచిస్తోంది. ఆ విధంగా మరో 10వేల కోట్ల రూపాయలు సమకూర్చుకోవాలని కసరత్తు చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం.రుణమాఫీని మూడు దశలుగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ముందుగా లక్ష రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేయనుంది. ఆ తర్వాత ఒకటిన్నర లక్ష వరకు ఉన్న పంట రుణాలు మాఫీచేసి... చివరిగా మూడో దశలో రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేయాలని ఆలోచిస్తోంది. ఇలా చేస్తే... కాస్త ఆర్థిక భారం తగ్గించుకోవచ్చని... నిధుల సమీకరణకు కూడా సమయం ఉంటుందనేది తెలంగాణ ప్రభుత్వం యోచన. అయితే... మూడ విడతల్లో రుణమాఫీ చేసినా... మొత్తం ప్రక్రియ రోజుల వ్యవధిలోనే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏది ఏమైనా... వచ్చే వారంలో.... అంటే ఈనెల 15 తర్వాత రుణమాఫీని ప్రారంభించే అవకాశం ఉందని.. ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. రైతు రుణమాఫీతోపాటు.. రైతు భరోసాపై కసరత్తు చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేసేందుకు... ఇప్పటికే రైతు భరోసా సదస్సులు నిర్వహిస్తోందిఖమ్మంతో మొదలుపెట్టి... ఈనెల 22 వరకు ఉమ్మడి జిల్లాల వారిగా వర్క్‌షాప్స్ నిర్వహిస్తోంది. రైతులు, రైతు సంఘాల నేతల నుంచి అభిప్రాయాలు సేకరిస్తోంది. అందరి అభిప్రాయాలు సేకరించాక... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని కేబినెట్ సబ్‌కమిటీ విధివిధానాలపై ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందిస్తుంది. ఆ నివేదిక వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సభ ముందు పెడతారు. సభలోనే రైతు భరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉంది.

**రుణమాఫీ వారికి నో**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలలో ప్రధానమైనది రైతు రుణమాఫీ. ఆ రుణమాఫీకి సంబంధించి ప్రస్తుతం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ రుణమాఫీ కోసం దాదాపు 31 వేల కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఇవ్వడంతో రుణమాఫీ పథకానికి సంబంధించి ప్రభుత్వం అర్హులను గుర్తించే పనిలో పడింది. నిధుల లభ్యత లేని కారణంగా.. అర్హులకే రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా షాకింగ్ నిర్ణయం తీసుకుంది. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రుణమాఫీ వర్తింప చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రుణమాఫీ కోసం అవసరమయ్యే 31 వేల కోట్లకు.. ప్రభుత్వం ఇప్పటికే 10,000 కోట్లను సిద్ధం చేసుకుంది. టీజీ ఐఐసీ భూములను బ్యాంకులకు తనఖా పెట్టి మరో 10 వేల కోట్లను సమీకరించనుంది. రుణాల రూపంలో మరో 10 వేల కోట్లను ఏర్పాటు చేసుకోనుంది. ఒకే దఫాలో రెండు లక్షల పంట రుణాన్ని మాఫీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఆగస్టులోగా ఈ రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి రుణమాఫీ పథకం ప్రధాన కారణమైంది. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రుణమాఫీ విషయంలో పిల్లి మొగ్గలు వేయడంతో.. అలాంటి పరిస్థితి తలెత్తకూడదని రేవంత్ ప్రభుత్వం కట్టుదిట్టంగా అడుగులు వేస్తోంది. నిధుల లభ్యత లేకపోయినప్పటికీ.. ఉన్న వనరుల ఆధారంగా నిధులను సమీకరించుకుంటున్నది. క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఆగ్రహం వ్యక్తం కాకముందే.. రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. అయితే ఈ రైతు రుణాల జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులను మొదట మినహాయించాలి అనుకున్నప్పటికీ.. ఆ తర్వాత ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ప్రజా ప్రతినిధులు మినహా, మిగతా వారందరి రుణాలను మాఫీ చేసేందుకే ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

# ప్రపంచ జనాభా ప్రతి 14 నెలలకు 100 మిలియన్లు

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్ లో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ జనాభా దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం జూలై 11 న నిర్వహించబడే వార్షిక కార్యక్రమం, ఇది ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమం 1989లో యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం యొక్క పాలక మండలిచే స్థాపించబడింది. ఇది జూలై 11, 1987న ఐదు బిలియన్ల ప్రజలకు ప్రపంచ జనాభా చేరిన సుమారు తేదీ అయిన ఫైవ్ బిలియన్ డేలో ప్రజల ఆసక్తి నుండి ప్రేరణ పొందింది. ప్రపంచ జనాభా దినోత్సవం కుటుంబ నియంత్రణ యొక్క ప్రాముఖ్యత, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం, వంటి వివిధ జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ జనాభాలో పత్రికా ఆసక్తి, సాధారణ అవగాహన మొత్తం బిలియన్ల కొద్దీ ప్రజల పెరుగుదలలో మాత్రమే పెరుగుతుండగా, ప్రపంచ జనాభా సంవత్సరానికి సుమారుగా ప్రతి 14 నెలలకు 100 మిలియన్లు పెరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ Dr. రవీందర్ నాయక్, DMHO రఘునాథ్ స్వామి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు సాయి జెన్ శేఖర్, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.









## తైబజార్ వేలం పాట

**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో తైబజారు వేలంపాట నిర్వహించడం జరిగినది. పురపాలక సంఘం పరిధిలోని పోచారం, నారపల్లి, ఇస్మాయిల్ ఖాన్ గూడ, అన్నోజిగూడ, గ్రామాలలో తైబజార్ వేలం నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానించగా గడువు తేదీ 10 వరకు 03 మంది దరఖాస్తులు సమర్పించినారు. తేది: 11 గురువారం నాడు ఉదయం గం. 10:30 నిమిషలకు చైర్ పర్సన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ పి. వేమన రెడ్డి, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో పోచారం పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో 20242025 ఆర్థిక సంవత్సరానికి తైబజార్ బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఇట్టి తైబజార్ గడువు 9 నెలల వరకే ఉంటుంది అని వేలం పాటలో పాల్గొన్న సభ్యులకు తెలియజేయనైనది. ఈ వేలం పాటలో దరఖాస్తు చేసుకున్న 03 మంది అభ్యర్థులు పాల్గొనడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన తైబజార్ అప్సెట్ ధర రూ.5,65,125/ల నుండి వేలం పాట ప్రారంభించబడింది. వేలం పాటలో పాల్గొన్న వారిలో కొక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, తండ్రి. శ్రీ.రాజయ్య, నివాసము ఇంటి నెం. 4300/235, అన్నోజీగూడ అత్యధికంగా వేలం పాడి రూ.5,67,000/ (ఐదు లక్షల అరవై ఏడు వేలు రూపాయలు) వేలం పాట పాడి తైబజార్ హక్కులు పొందినారు. ఇట్టి వేలం పాటలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ పి వేమన రెడ్డి, కౌన్సిల్ సభ్యులు గొంగళ్ళ మహేష్, సింగిరెడ్డి సాయి రెడ్డి, బెజ్జంకి హరి ప్రసాద్ రావు, సుర్వి రవీందర్, కోఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలీ, మున్సిపల్ మేనేజర్ కిరణ్, ఆర్.ఐ. సాయి రాజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఈ వేలం పాటలో పాల్గొన్నారు.





## కేటీఆర్ ని కలిసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో పాటు మేడ్చల్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కేటీఆర్ నివాసానికి తరలి వెళ్లిన నాయకులు కలిసి కాసేపు ముచ్చటించారు. కేటీఆర్ ని కలిసిన వారిలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్ తదితరులు ఉన్నారు.

## విమానాశ్రయాలను తలపించేలా రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ

- మేడ్చల్ రైల్వే స్టేషన్ పనులను పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్

**జయభేరి, మేడ్చల్ :**

బ్రిటిష్ కాలం నాటి రైల్వే స్టేషన్లను అత్యాధునిక సాంకేతికతో అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ మొదలు పెట్టిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మేడ్చల్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న ఆర్.యు.బి పనులను పరిశీలించి, రైల్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రెండువేల కోట్లతో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేపట్టడం జరిగిందని, సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి రైల్వే స్టేషన్లను విమానాశ్రయాలను తలపించే విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపీ తెలిపారు. మేడ్చల్ రైల్వే స్టేషన్లో రూ.32 కోట్లతో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, మరి 20 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అండర్ పాస్ బ్రిడ్జ్ పనులు పూర్తి చేసే విధంగా చూస్తామని ఈటల తెలిపారు. గౌడవెల్లి, గుండ్ల పోచంపల్లి, బొల్లారం, అల్వాల్, అమ్ముగూడా రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నామన్నారు. మెట్రోరైలు మాదిరిగా ఎంఎంటీఎస్ కి కూడా దగ్గర దగ్గర స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని వారి సూచనలను కేంద్రమంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ ఈటల పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో అతి త్వరలో రైల్వే అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిపిఎం జిఎస్ ఏకే సింగ్, డిఇఎన్ ముత్యాలు నాయుడు, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ గోవిందరావు, మేడ్చల్ స్టేషన్ సూపరింటెండెంట్ లక్ష్మీ నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి, నాయకులు అమరం మోహన్ రెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, నందారెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల నియంత్రణ నివారణకు అవగాహన



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎం పీ డీవో ఆఫీస్ దేవరకొండ నందు సీజనల్ వ్యాదుల నియంత్రణ మరియు నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మునిసిపల్ కమీషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లలో నిల్వ వుండే నీటి కులాయిలు, టైర్లు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలను వాడాలని, నూలు దుస్తులు ధరించడం వలన మనల్ని మనం రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వైద్య సిబ్బంది కీర్తి, మునిసిపల్ మేనేజర్ ప్రశాంతి, సిబ్బంది నరేష్, రమేష్, ఎన్విరాంన్మెంట్ ఇంజనీర్ సక్కు నాయక్, మెప్మా టి. ఎమ్. సి. జగమంతు,వార్డు ఆఫీసర్లు, మునిసిపల్ సిబ్బంది నీల రవికుమార్, యాద రమాకాంత్, వైద్య సిబ్బంది, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా వర్కర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

- చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి




**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ కార్యాలయం, అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారులతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. గురువారం నాడు పోచారం మున్సిపల్ కార్యక్రమంలో వైద్యాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. డెంగ్యూ, చికెన్ గునియా, డయేరియా, మలేరియా, టైఫాడ్, పలు విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షా కాలంలో దొమల నివారణ చర్యలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకూ అవగాహన కల్పించాలని కోరారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ పి వేమన రెడ్డి, ప్రధానోపాధ్యాయులు స్వరూప రాణి, కౌన్సిల్ సభ్యులు గొంగళ్ళ మహేష్, సింగిరెడ్డి సాయి రెడ్డి, బెజ్జంకి హరి ప్రసాద్ రావు, సుర్వి రవీందర్, కోఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలీ, డా సౌమ్య, మున్సిపల్ మేనేజర్ కిరణ్, ఆర్.ఐ. సాయి రాజ్, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిత్రియాలలో ఉచిత వైద్య శిబిరం

- కీర్తిశేషులు జాల వెంకటరెడ్డి అండాలమ్మ జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం
- జిల్లా పరిషత్ పాఠశాలలో వైద్య శిబిరం
- భారీ ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలి
- లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ




**జయభేరి, చందంపేట :**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఈనెల 13న చిత్రీయాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ తెలిపారు. యశోద ఆసుపత్రి మలక్ పేట హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు జాల వెంకటరెడ్డి, అండాలమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు జాల నరసింహారెడ్డి, జాల తిలక్ రెడ్డి ఆర్థిక సాయంతో ఈనెల 13 శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం చిత్రియాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అన్నిరకాల వైద్యానికి సంబంధించినటువంటి వైద్యులు హాజరవుతున్నట్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి హైదరాబాదులో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడునని తెలిపారు. సమీప గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఏర్పుల సాయిలు మృతి బాధాకరం

- కంకణాల వెంకట్ రెడ్డి

**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల సాయిలు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం వింజమూరు లో ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్,రమావత్ బిచ్య నాయక్,చందర్ నాయక్,ఆరెకంటి రాధాకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య,ఆరెకంటి కోటి,ఏర్పుల శ్రీను, ఏర్పుల జంగయ్య, సిమర్ల కృష్ణ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తిగుల్ గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్త



**జయభేరి, జులై 11:**

సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తీగుల్ గ్రామంలోని హనుమాన్ ఆలయ నిర్మాణానికి గాను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్త ముందుకు వచ్చారు. తన వంతు సాయంగా 50 వేల రూపాయల విరాళాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి కి అందచేశారు. గ్రామంలో హనుమాన్ ఆలయాన్ని నిర్మించేందుకు గాను తన వంతు సాయంగా విరాళాన్ని అందజేసినట్లు ఈ సందర్భంగా ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్త వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జగదేపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, బట్టు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల విభాగం అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, చౌదరి కరుణాకర్, ఎండి కుద్దుస్, పన్నీరు లోకేష్, మనోజ్, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎడ్ల జనార్దన్ రెడ్డి, బాలకృష్ణ, హనుమాన్ యూత్ అధ్యక్షులు కొట్టాల మహేష్, నరేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఆస్పత్రిలో అక్రమ దందా..!

- జోరుగా లింగ నిర్ధారణ పరీక్షలు
- అక్రమంగా అబార్షన్లు చేస్తున్న వైనం.
- హుజరాబాద్ లో ఘటన
- నిందితుడిని అరెస్టు చేసిన హుస్నాబాద్ పోలీసులు.

**జయభేరి, హుజురాబాద్ :**

హుజురాబాద్ పట్టణంలోని మాధవి నర్సింగ్ హోమ్ లో ఓ వివాహితకు అక్రమంగా అబార్షన్ చేసిన ఘటనలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీసులు నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం హుజురాబాద్ పట్టణంలో సంచలనం కలిగించింది హాస్పిటల్ డయాగ్నస్టిక్ సెంటర్ లపై పోలీసులు దాడి చేసి పిండాన్ని గర్భస్రావం చేసి తొలగించినట్లు విచారణలో వెల్లడైంది ఈ కేసులో ఆసుపత్రి పిఆర్ఓ ఒక మహిళా డాక్టర్ ఆసుపత్రి నిర్వహకులు సహకరించి ఆసుపత్రి సిబ్బందిపై పిసిపి ఎన్డిటి ఆక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు హుస్నాబాద్ పోలీసులు పేర్కొన్నారు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన యువతి అదే పట్టణానికి చెందిన ఓ వ్యక్తితో కొంతకాలం సహజీవనం చేస్తుంది కొద్దిరోజులగా ఆమె గర్భం దాల్చింది ఈ విషయాన్ని యువతి తల్లిదండ్రులకు చెప్పి ఆ యువకుడిని ప్రేమ వివాహం చేసుకుంది అయితే ఆ యువకుడికి ఇంతకుముందే వివాహం అయినట్టు గుర్తించిన తల్లిదండ్రులు తన కూతురుకు అబార్షన్ చేయించాలని నిర్ణయించుకున్నారు అందుకు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం టేకుమట్ల కు చెందిన ఆర్ఎంపి సహాయంతో జమ్మికుంట పట్టణంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆ యువతిని హుజురాబాద్ లోని మాధవి నర్సింగ్ హోమ్ లో అక్రమంగా అబార్షన్ చేయించారు ఈ భ్రూణ హత్య కేసుపై ఆ యువతి కుటుంబ సభ్యులపై హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టింది అయితే ఆమె కుటుంబ సభ్యులకు మధ్యవర్తం వహించిన వారిని జైలుకు పంపించడం జరిగింది. పట్టణంలోని మాధవి నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్న పాపిరెడ్డి ఆసుపత్రి పి.ఆర్.ఓ సత్యనారాయణ సిబ్బంది రజితను పోలీసులు అదుపులో తీసుకొని విచారించంగా యువతికి అబార్షన్ చేసినట్లు వెల్లడైంది. అక్రమ అబార్షన్లు కు ప్రైవేట్ ఆస్పత్రిలో అడ్డగా మారుతున్నాయి విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటూ అమాయక ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని పలు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు అదేవిధంగా ఆర్ఎంపీల సహాయంతో లింగ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తూ భ్రూణ హత్యలకు పాల్పడుతున్న నర్సింగ్ హోమ్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆగడాలను అడ్డుకట్టవేయాలని కోరుతున్నారు.

## ఈనెల 24 నుంచి తెలంగాణా అసెంబ్లీ సమావేశాలు



**జయభేరి, హైదరాబాద్, జూలై 11:**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చేసింది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల నిర్వహణపై ఈరోజు (గురువారం) అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీలో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్‌లు రామచంద్రనాయక్, ఆది శ్రీనివాస్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

## పేద ప్రజల ఆశాజ్యోతి బండి

- ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు
- రోగులకు పండ్లు, రక్తదానం చేసిన బిజెపి కార్యకర్తలు



**జయభేరి, హుస్నాబాద్ :**

హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఎల్కతుర్తి భీమదేవరపల్లి , సైదాపూర్, చిగురుమామిడి, అక్కన్నపేట, తదితర మండలాల్లో గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు రక్తదానం కార్యక్రమాలు చేపట్టారు అనంతరం చౌరస్తాలో పెద్ద ఎత్తున భాజపా కార్యకర్తలు తరలివచ్చి కేక్ కట్ చేసి కేంద్రమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ పేదల ఆశాజ్యోతి అని పేద ప్రజల తరపున ఆయన చిన్నప్పటినుండి అనేక కార్యక్రమాలు చేసి ఈరోజు ఎంతో ఉన్నతమైన శిఖరాన్ని అవరోధించినటువంటి బండి సంజయ్ మనకందరికీ ఆదర్శప్రాయుడని మనసున్న మంచి నేతగా గుర్తింపు పొందాడని ఆయన అన్నారు.

**హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పోలోజు రాజేందర్**

ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో పాటు బిజెపి మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్ ,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెందట భూశంకరాచారి ,బిజెపి అక్కన్నపేట మండల కార్యదర్శి కళ్యాణ్ విష్ణు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏర్రోజు సాయి, వారుకోలు నాగరాజు, ఆశడం శ్రీనివాస్, బొడిగే వెంకటేష్, పోలజు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# BRS మళ్లీ TRS కావాల్సిందే..!

- BRS గా మార్చి చాలా పెద్ద తప్పు చేశాం తెలంగాణ పేరు లేకుండా పేగు బంధం తెగిపోయింది




**జయభేరి, హైదరాబాద్ :**

ఏప్రిల్ 27 వ తేదీ 2001 పెద్ద సంఖ్యలో హైదరాబాద్ చేరుకున్న తన అనుచరుల మధ్య నాంపల్లి దర్గా నుంచి మొదలైంది కేసీఆర్ ప్రయాణం. ముందు రోజు రాత్రి సొంతూరు చింతమడక నుంచి బయలుదేరి మరునాడు హైదరాబాద్ వచ్చారు. అసెంబ్లీ ఎదురుగా అమర వీరుల స్తూపం వరకూ వెళ్లారు. అక్కడ నివాళులు అర్పించాక, జలదృశ్యంగా పిలిచే కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం దగ్గరకు చేరారు కేసీఆర్. ఆ జలదృశ్యమే తెలంగాణ రాష్ట్ర సమితి రాజకీయ పార్టీ ప్రకటనకు వేదిక అయింది. ఆ తరువాత కొంత కాలం ఆ పార్టీ కార్యాలయంగా కూడా పనిచేసింది. తరువాత బంజారాహిల్స్ లో తన నివాసంలో పార్టీ పనులు చేసేవారు కేసీఆర్. 2004లో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో భవన నిర్మాణం ప్రారంభమైంది. 2006 సొంత పార్టీ ఆఫీసు ప్రారంభించారు.

2001లో పార్టీ పెట్టే నాటికి తెలుగుదేశం ప్రభుత్వంలో రవాణా మంత్రిగా పనిచేశారు కేసీఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ స్పీకర్ గా ఉన్నారు. ఆ డిప్యూటీ స్పీకర్ పదవికీ, తెలుగుదేశం పార్టీకీ, తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేశారాయన. అంతకు కొంత కాలం ముందు నుంచే, అంటే సుమారు మార్చి నెల నుంచే ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం రాజీనామా చేయాలని నిర్ణయించుకుని అందుకు తగ్గ ఏర్పాట్లలో నిమగ్నమైనట్టు సన్నిహితులు చెబుతారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యావంతులు, కవులు వంటి వారితో ఆయన సమావేశమైనట్టు, అప్పటికే కేసీఆర్ మనసులో ప్రత్యేక పార్టీ ఏర్పాటుపై ఒక అవగాహన ఉన్నట్టు చెబుతారు సన్నిహితులు. 2001 మేలో కరీంనగర్ లో జరిగిన ఒక సమావేశానికి అప్పటి ఝార్ఖండ్ ముఖ్యమంత్రి శిబు సోరెన్ ను కూడా ఆహ్వానించారు. ఆర్థిక శాస్త్ర నిపుణులు ప్రొఫెసర్ జయశంకర్ ను తెలంగాణ సిద్ధాంత కర్తగా ప్రకటించారు కేసీఆర్. జయశంకర్ తుదిశ్వాస వరకూ తెలంగాణ రాష్ట్ర సమితితోనే కొనసాగారు.

మొట్టమొదట టీఆర్ఎస్ తో పాటూ తొలి అడుగు వేసిన వారిలో ఆలె నరేంద్ర, ప్రొఫెసర్ జయశంకర్, ఇంజినీర్ విద్యాసాగర్, వి ప్రకాశ్, సత్యనారాయణ రెడ్డి, గాదె ఇన్నయ్య.. ఇలా ఎన్నో పేర్లున్నాయి. వారిలో కొందరు చివరి వరకూ టీఆర్ఎస్ తో కలసి నడిచారు. కొందరు విబేధించి విడిపోయారు. నాయకుడు అంటే ప్రజల క్షేమాన్ని కాంక్షించడం. వారి మంచి కోసం నిత్యం మథనపడడం. అది కేసీఆర్ లో పుష్కలంగా కనిపిస్తుంది. పాజిటివ్ గా ఆలోచించే వాళ్లకు , సమాజాన్ని ప్రేమించే వాళ్లకు మాత్రమే కేసీఆర్ ఆలోచనలు , ఆయన పథకాలు అర్థమవుతయి. చిల్లర మాటలు మాట్లాడి అదే రాజకీయం అనుకునే వాళ్లకు కేసీఆర్ ఆలోచన, ఆచరణ అర్థమయ్యే అవకాశం లేదు. తెలంగాణ ఏమై పోయినా ఫర్వాలేదు కాని కేసీఆర్ అధికారంలో ఉండొద్దని ఆలోచించే మూర్ఖులు తప్ప తెలంగాణ ప్రజలందరూ సంతోషంగానే ఉన్నరు. ప్రజలందరి సమస్యలను ఒకేసారి పరిష్కరించడం ఏ పాలకుడికీ సాధ్యం కాదు. ఒకప్పుడు తెలంగాణ ఎలా ఉంది ? ఇప్పుడు ఎలా ఉంది ? అనేది నేల మీద నడిచే ప్రతి ఒక్కరికీ తెలుసు. సరైన పాలకుడు లేక నానా కష్టాలు పడుతున్న రాష్ట్రాలు, దేశాలు చాలా ఉన్నయి. తెలంగాణ గురించి విషాన్ని చిమ్మే వాళ్ళ మాటలు పొరపాటున నమ్మితే మళ్ళీ తెలంగాణ మరో 20 ఏళ్ళు వెనక్కిపోతుంది. తెలంగాణ వ్యతిరేకులు ఒక్కటవుతున్నరు. తెలంగాణ ప్రేమికులందరూ ఏకం కాకపోతే నష్టం. తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పోయే ప్రముఖుల పేర్లలో కేసీఆర్ ఒకటి. పూర్తి పేరు కల్వకుంట్ల చంద్రశేఖరరావు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనకే దక్కింది. ఆయన సాగించిన తెలంగాణ విమోచన సమరం తెలంగాణ ప్రజల్ని విజయతీరాలకు తీసుకెళ్లి ప్రత్యేక రాష్ట్రాన్ని తీసుకువచ్చేలా చేసింది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి అపరచాణక్యుడిలా ఉద్యమాన్ని నడిపి తెలంగాణను సాధించే వ్యక్తిగా నిలిచారు కేసీఆర్. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ అనంతరం తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనేక సంక్షేమ పథకాల్ని అమలు చేస్తే బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు గులాబీ బాస్.



**ఆలేటి రమేశ్**
99487 98982


ఇది నాటితెలంగాణ పట్ల పూర్తి నిబద్ధత కలిగిన నాయకుడు కాబట్టే కనీసం మూడు దశాబ్దాల సమయం తీసుకునే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టు మూడేళ్ళ కాలంలోనే పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేశారు... రైతులకు కష్టాలను దూరం చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారు. ఒక ఉద్యమం విజయం సాదించాలంటే ఓపిక కావాలి,వ్యూహం కావాలి,నేర్పు కావాలి, సమస్య తీవ్రతను ప్రజలకు అర్దమయ్యేలా వివరించే చతురత కావాలి,ఎత్తుపల్లాలను అదిరోహించే శక్తి కావాలి ఇవన్నీ ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరగలుగుతారు.. ఇవన్నీ ఉన్నవాడే కేసీఆర్ ఒక ఉద్యమం ప్రజల్లోకి వెళ్ళిందంటే దాన్ని ఆపేవాడే ఉండడు.ఆ ప్రజల్లోకి తీసుకెల్లేవాడికోసం తెలంగాణా ఎదురుచూసింది.జయశంకర్ సార్ చెప్పినట్టు కేసీఆర్ మాత్రమే ఈ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించగలడు అని సర్ అన్నడు.

ఉద్యమం చల్లారుతుందనుకుంటున్న ప్రతీసారీ రాజీనామాలు,లేదా ఇంకోరూపంలో ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసాడు.గల్లీల అరిస్తే డిల్లీ పీఠం కదిలేలా చేసాడు. యావత్ తెలంగాణా ను ఏకం చేసిండు.ప్రాణత్యాగానికి సైతం సిద్దపడిండు.డిల్లీలో గడపగడపకు తిరిగి తెలంగాణా తల్లి సంకెళ్ళను తెంపిండు.అలాంటి వ్యక్తి తెలంగాణను నాశనం చేస్తాడు అనుకోవడం మూర్కత్వం తప్ప ఏమవుతుంది.. కొందరు మూర్కశిఖామనుల ముఠా రాష్ట్రంల మోపైంది.ఉద్యమ సమయాన ఎమ్మెల్యే సీటు,మంత్రి పదవిపోతే మేం బ్రతకలేమని ఉద్యమాన్ని అణచివేయజూసిర్రు.అన్ని తెలిసిన ఓ మేదావి అమెరికా ఇమానం ఎక్కిదిగంగనే ఇగురం తప్పిండు. మన ఇంటి కూర వద్దని పక్కింటి కూరకు ఆశపడ్డడు..బాగు చేస్త జనాన్ని ఉద్దరిస్త అని మూర్కుల ముఠాను వెంటేసుకిని టెంటేసుకుని ఆడొకన్ని ఆడొకన్ని పట్టుకుని తెలంగాణాను ఆగం పట్టిస్తండు ఆ మేదావి..

సుదీర్గ లక్ష్యం పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానం కేసీఆర్ ఎక్కడా రాజీపడలే,తన జీవితమంతా తెలంగాణా కోసమే గడిపిండు.తన ప్రతీ కదలిక తెలంగాణా కోసమే జరిపిండు.ఒక బక్కమనిషి పోరాటం యావత్ ప్రపంచాన్నే తెలంగాణా వైపు చూసేలా చేసింది అలాంటి గొప్ప మనిషి తాను పోరాడి సాదించిన తెలంగాణాను ఆగంపట్టిస్తడా అసలు అలా వాదిస్తున్న ఈ మూర్కుల ముఠాకు బుద్దుందా.. విమర్శలు ఆయనకు కొత్తకాదు.బహూషా ఈ దేశంలో ఈయనకున్నంత మంది శత్రువులు(రాజకీయంగా)ఎవ్వరికి ఉండక పోవచ్చు.తెల్లారిలేస్తే కేసీఆర్ నే వారి టార్గెట్ .ఐతే ఈ విమర్శ అనేది కొంచెం వివరణాత్మకంగా ఉండాలి కానీ ఈ మూర్కుల ముఠా చేసే విమర్శలు అర్దం పర్దం లేనివి.ఒక ఆరోపణ చేస్తరు దాన్ని నిరూపించరు.అడ్డదిడ్డంగా మాట్లాడుతరు.ఒక ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు కొంత విజ్ఞత అవసరం.ఆ విజ్ఞతను కోల్పోయి వికృత చేష్టలతో మూర్కులుగా మిగిలిపోతున్నరు.

ఎవరో చెప్పేది కాదు కేసీఆర్ ఏంటో చరిత్ర చెబుతుంది. ఆయన్ను ఎంత అణగదొక్కాలని చూస్తే అంతకు రెట్టించిన వేగంతో పైకి లెస్తడు..ఇది చరిత్ర చెబుతున్న నిజం.. మాటలతో ప్రజలను మంత్రముగ్ధులను చేయడంలో కేసీఆర్ది అనితరసాధ్యమైన శైలి. ప్రజాస్వామ్య రాజకీయాల్లో ప్రసంగకళకు ఎంత ప్రాధాన్యం ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే, మాటకు కట్టుబడి ఉండకపోవడం ఇప్పటి రాజకీయాల్లో మామూలై పోయి ఉండవచ్చు. కానీ, ప్రజా జీవితంలో అది మరీ అంత మామూలైపోలేదు. 'ఇచ్చిన మాట 'కు ఇంకా ఒక సామాజిక విలువ కొనసాగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి అంటే కేసిఆర్ మళ్లీ రావాల్సిందే ...

## నీట్ కౌన్సిలింగ్ ఏర్పాట్లు



**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 11:**

నీట్ యూజీ కౌన్సిలింగ్ జులై మూడో వారంలో నిర్వహిస్తామని, తిరిగి పరీక్షను నిర్వహించలేమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో బుధవారం అఫిడ్‌విట్ దాఖలు చేసింది. నీట్ లో అక్రమాలు, అవకతకలు జరిగినట్టు దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టిన మర్నాడే కేంద్రం తన నిర్ణయం వెల్లడించడం గమనార్హం. నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్ అయిన విషయం వాస్తవమేనని, పరీక్ష సమగ్రతను దెబ్బతీశారని నిర్ధారణ అయినా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా తిరిగి తాము పరీక్ష నిర్వహణకు ఆదేశిస్తామని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.ఫలితాల సమగ్ర విశ్లేషణలో పెద్ద ఎత్తున అవకతవకలు జరగలేదని లేదా స్థానిక అభ్యర్థులు లబ్ధిపొందినట్లు ఆధారాలు లేవని కోర్టుకు సమర్పించిన అఫిడ్‌విట్ లో కేంద్రం పేర్కొంది. మళ్లీ పరీక్ష నిర్వహించే ఉద్దేశం లేదని కూడా తన వైఖరిని పునరుద్ఘాటించింది. నిరాధారమైన అనుమానాల ఆధారంగా పరీక్షను రద్దుచేస్తే మే 5న పరీక్షకు హాజరైన దాదాపు 24 లక్షల మంది విద్యార్థులపై భారం పడుతుందని అభిప్రాయపడింది.నీట్‌యూజీ కౌన్సెలింగ్ ప్రక్రియను జూలై మూడో వారం నుంచి నాలుగు దశల్లో ప్రారంభించాలని భావిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ఏ అభ్యర్థి అయినా అవకతవకలకు పాల్పడినట్లు తేలితే, వారి ప్రవేశాన్ని రద్దుచేస్తామని వివరించింది. అవకతవకలు, పేపర్ లీకేజీని దృష్టిలో ఉంచుకుని పరీక్షను మళ్లీ నిర్వహించాలని కొందరు పిటిషనర్లు డిమాండ్ చేయగా, మరికొందరు పరీక్షను రద్దుచేయవద్దని పిటిషన్ వేశారు.నీటీ యూజీ డేటాపై ఐఐటీ మద్రాస్ నిపుణులు సాంకేతిక విశ్లేషణను నిర్వహించారని, సామూహిక మాల్‌ప్రాక్టీస్ లేదా పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు ప్రయోజనం చేకూర్చే సూచనలు కనిపించలేదని కేంద్రం తన అఫిడవిట్ లో పేర్కొంది. విద్యార్థులు పొందిన మార్కులలో ప్రత్యేకంగా 550 నుంచి 720 వరకు పెరుగుదల ఉందని డేటా వెల్లడించింది. ఈ పెరుగుదలకు సిలబస్‌లో 25% తగ్గింపు కారణమని కేంద్రం వెల్లడించింది. ఎక్కువ స్కోర్‌లు చేసినవారు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడే అవకాశం చాలా తక్కువ ఉందనే సూచనలు ఉన్నాయని వివరించింది.నీట్ లో అక్రమాలు జరిగాయా? లేదా? అనేది సాంకేతికత విశ్లేషణ ద్వారా తేల్చాలని ఐఐటీ మద్రాస్‌కు కోరినట్టు కేంద్రం తెలిపింది. కాగా, గతంలో సమర్పించిన అఫిడ్‌విట్ లోనూ ఇదే అంశాలను కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, ఈ అంశంపై సీబీఐ విచారణ కూడా కొనసాగుతున్నట్టు అఫిడ్‌విట్ లో తెలియజేసింది. మరోవైపు, లీక్ అయిన పేపర్ ఎంతమందికి చేరింది? ఎలా చేరింది? లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఎందరి ఫలితాలను విత్ హోల్డ్‌లో ఉంచారు? వీటికీ సమాధానాలు కావాలని.. వీటన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.



## చిక్కుల్లో సిద్ధిరామయ్య

**జయభేరి, బెంగళూరు, జూలై 11:**

కర్ణాటకలో మరోసారి తీవ్ర రాజకీయ దుమారం రేగింది. ఈసారి ఏకంగా సీఎం సిద్ధరామయ్య, ఆయన కుటుంబంపైనే తీవ్ర ఆరోపణలు రావడం పెను సంచలనంగా మారింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముడా కుంభకోణం కర్ణాటకలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ముడా కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన కుటుంబానికి పాత్ర ఉందని ఆరోపిస్తూ.. ఓ సామాజిక కార్యకర్త పోలీసులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోని మైసూరులోని విజయనగర్ పోలీస్ స్టేషన్‌లో సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ఫిర్యాదు చేశారు.ముడా కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతమ్మ, కుమారుడు కర్ణాటక ఎమ్మెల్సీ యతీంద్ర కూడా ఉన్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరితో పాటు మొత్తం 9 మందిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణం సీఎం సిద్ధరామయ్య కనుసన్నల్లోనే జరిగిందని ఇప్పటివరకు ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ ముడా స్కామ్ ద్వారా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ.. భారీగా లబ్ధి పొందారని తాజా ఫిర్యాదులో ఆరోపించారుముడా భూ కేటాయింపుల కుంభకోణంలో సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ, ముడా అధికారులతోపాటు మైసూరు జిల్లా కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారుల పాత్ర ఉందని స్నేహమయి కృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు డిమాండ్ చేశారు. అయితే ముడా అవకతవకలపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించిన మైసూరు పోలీసులు.. ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయక పోవడం గమనార్హం.సీఎం సిద్ధరామయ్య, ఆయన కుమారుడు యతీంద్ర రూ. 4 వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారని కర్ణాటక బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సీఎం సొంత జిల్లా మైసూరులో తన భార్య పార్వతమ్మ పేరుమీద చట్టవిరుద్ధంగా రూ .కోట్ల విలువ గల భూములను కేటాయించుకున్నారని.. బీజేపీ నేత ఆర్ అశోక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంలో మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారుల ప్రమేయం కూడా ఉందని వాదిస్తున్నారు. అయితే ఈ కుంభకోణం విషయం బయటికి రాకుండా ఉండేందుకు.. ఆ అధికారులను సిద్ధరామయ్య సర్కార్ ఆగమేఘాల మీద ట్రాన్స్‌ఫర్ చేసిందని ఆరోపించారు. ఈ భూ కుంభకోణం వివరాలు పూర్తిగా బయటికి రావాలంటే సీబీఐ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణల ప్రకారం.. మైసూరు నగర శివార్లలోని గ్రామీణ ప్రాంతాల్లో సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతమ్మకు 3 ఎకరాల 16 గుంటల భూమి ఉంది. అయితే ఆ భూములను సేకరించిన కర్ణాటక ప్రభుత్వం.. వాటికి బదులుగా మైసూరు నగరంలోపల అత్యంత ఖరీదైన ప్రాంతాలైన విజయ నగర్, దట్టగల్లీ, జేపీ నగర్, ఆర్టీ నగర్, హంచయాసతాగల్లీలో.. భూములను కేటాయించింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఎకరం భూమిని ప్రభుత్వం సేకరిస్తే.. నగరంలో అర ఎకరం భూమిని కేటాయించారు.

అయితే ముఖ్యమంత్రి కుటుంబానికి అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో భూములను కేటాయించాలని ఎవరు సిఫారసు చేశారని బీజేపీ నేత ఆర్ అశోక్ ప్రశ్నించారు. మంత్రివర్గం అనుమతి లేకుండా భూములు కేటాయించే అధికారం ఎవరికి ఉంటుందని.. ముఖ్యమంత్రికి తెలియకుండానే ఇంత భారీ కుంభకోణం జరిగిందా అని నిలదీశారు. అయితే ముడా భూ కుంభకోణం గురించి బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ఆరోపణలను ఖండించిన ముఖ్యమంత్రి.. తమ కుటుంబానికి ఆ భూములను ఎవరు, ఎలా కేటాయించారో తనకు తెలియదని వెల్లడించారు. అయితే ఈ భూ కేటాయింపులు బీజేపీ ప్రభుత్వ హయాంలోనే జరిగినట్లు తెలిపారు. రింగ్‌రోడ్డుకు సమీపంలో తన భార్య పేరుమీద 3.16 ఎకరాల భూమి ఉన్నది నిజమేనని పేర్కొన్నారు. తమ భూమిని సేకరించకుండానే ముడా అధికారులు అక్కడ లే అవుట్ వేసి.. లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు వివరించారు. చట్ట ప్రకారం తమ భూములకు బదులుగా వేరేచోట భూములు ఇస్తామని ముడా అంగీకరించిందని.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇదంతా బీజేపీ అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని స్పష్టం చేశారు.



# శ్రీలంక పర్యటన ఖరారు..

## తొలి మ్యాచ్ ఎప్పుడంటే..?

పొట్టి వరల్డ్ కప్‌ను రెండోసారి ముద్దాడిన టీమిండియా త్వరలోనే శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. జగజ్జేతగా భారత జట్టు లంక గడ్డపై మూడు మ్యాచ్‌ల చొప్పున వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. లంక పర్యటనకు టైమ్ దగ్గర పడడంతో గురువారం బీసీసీఐ సిరీస్ షెడ్యూల్ విడుదల చేసింది. జూలై 26 న పొట్టి సిరీస్ షురూ కానుండగా.. ఆగస్ట్ 1వ తేదీ వన్డే సమరం మొదలవ్వనుంది. టీ20 మ్యాచ్‌లన్నీ పల్లెకెలె స్టేడియంలో, మూడు వన్డేలన్నీ కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరుగనున్నాయి. జూలై 26వ తేదీన జరిగే మ్యాచ్‌తో సిరీస్ ఆరంభం అవుతుంది. భారత్, శ్రీలంక జట్ల మధ్య పల్లెకెల్ స్టేడియంలో జూలై 26 న తొలి టీ20 జరుగనుంది. అదే స్టేడియంలో జూలై 27న రెండో మ్యాచ్.. ఒక్క రోజు విరామం తర్వాత మూడో టీ20 నిర్వహించనున్నారు. అనంతరం రెండు రోజుల గ్యాప్‌తో వన్డే పోరు మొదలవ్వనుంది. ఆగస్ట్ 1న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా ఆతిథ్య జట్టును భారత్ ఢీ కొట్టనుంది. ఆగస్ట్ 4న రెండో వన్డే, ఆగస్టు 7వ తేదీన ఆఖరి వన్డే ఇదే స్టేడియంలో జరుగనున్నాయి. రాహుల్ ద్రవిడ్ తర్వాత కొత్త కోచ్‌గా ఎంపికైన గౌతం గంభీర్ కు ఈ సిరీస్ సవాల్ కానుంది. అయితే.. ఇంకా సహాయక బృందంలో ఉండేది ఎవరో తేలలేదు. అంతేకాదు లంక సిరీస్‌కు కెప్టెన్‌గా ఎవరు ఉంటారు? అనేది బీసీసీఐ వెల్లడించలేదు. రెండు ఫార్మట్ల సిరీస్ కాబట్టి ఇద్దరు కెప్టెన్లను నియమించే చాన్స్ ఉంది. పొట్టి సిరీస్‌కు హార్దిక్ పాండ్యా, వన్డే సిరీస్‌కు కేఎల్ రాహుల్ సారథిగా ఉంటారని సమాచారం.



# చింపుకున్న నాగరికం..
# చిరిగిపోయిన పేదరికం..



✍ కోట దామోదర్
93914 80475

భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే భారతీయ దుస్తులు ప్రపంచానికే ఆదర్శం గా నిలుస్తాయన్నది ఎప్పటికీ నిజం. మనుషుల వేషధారణను బట్టి వారు ఏ దేశానికి చెందినవారో చెప్పవచ్చు. ప్రతి దేశంలో వస్త్ర సంస్కృతి చాలా ముఖ్యమైనది. పూర్వం మన పెద్దలు "కట్టు, బొట్టు" పేర వస్త్రధారణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ నేటి మన యువత ఫ్యాషన్ రంగంలో అమెరికన్ మరియు యూరోపియన్ సంస్కృతికి ఎక్కువగా ప్రభావితమై మన స్వదేశీ వస్త్ర సాంప్రదాయానికి తిలోదకాలు ఇస్తున్నారని సాంప్రదాయవాదులు చాలా కాలంగా వాపోతున్నారు. మన యువత ఆర్థిక, వస్త్రధారణ, సంస్కృతీసాంప్రదాయాలు, ఆహారపు అలవాట్ల లాంటి ఎన్నోఅంశాలలో పాశ్చాత్య పోకడలను అనుకరిస్తున్నారనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. మన దేశ సంప్రదాయాలను విస్మరించి పాశ్చాత్య సంప్రదాయాలకు దాసోహం కావడం విచారకరం. మన దేశీయ వస్త్రధారణ పట్ల విముఖత మరియు విదేశీ వస్త్రధారణ పట్ల సుముఖతతో దేశీయ వస్త్ర పరిశ్రమలు, చేనేత పరిశ్రమలకు ఆదరణ కొరవడి మన నేతకారులు ఉపాధి కోల్పోతున్నారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే భారతీయ దుస్తులలో సైతం పాశ్చాత్య ఫ్యాషన్ లను తలదన్నే విధంగా అనేక మార్పులు వచ్చాయి. నేడు వస్త్రధారణలో చోటుచేసుకుంటున్న జుగుప్సాకరమైన మార్పుతో డబ్బున్నోడు బట్టలను ఫ్యాషన్ అంటూ చించుకుంటుండగా డబ్బు లేనోడు అవే చిరిగిన బట్టలను కుట్టి వేసుకుంటున్నారు.. అంత మార్పు జరిగింది..

ఆ రోజుల్లో ఒక మనిష ధనవంతుడా లేదా పేదవాడా అన్నది ఆ వ్యక్తి ధరించే బట్టలను బట్టి అంచనా వేసే వారు. కానీ ఈ రోజుల్లో 'ఫ్యాషన్' అనే వెర్రిలో అత్యధిక శాతం యువత చిరిగిన వస్త్రాలు ధరించడం వలన అది సాధ్యం కావడం లేదు.

**పేద, ధనిక అంతరాలు:** పేదవాడు ఆర్థికంగా ఎదగక పోవడానికి కారణం డబ్బు లేకపోవడమే. పేదవారికి ఏదైనా సాధించాలనే ఆలోచన, తపన, అవకాశాలు ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయడానికి పెట్టుబడి పెట్టే స్థోమత ఉండదు. ధనవంతుడు తన కళ్ల ముందు ఎన్నో అవకాశాలు మరియు తనకు కావలసినది కొనడానికి డబ్బు అందుబాటులో ఉండడంతో మరింత ధనవంతుడు అవుతాడు. అయినప్పటికీ మరింత సంపాదించాలనే ఆలోచనతో నిరంతరం కొత్త మార్గాలను వెతుక్కుంటూ మనశ్శాంతిని కోల్పోతుంటాడు. "కోటివిద్యలు కూటికొరకే" అన్నట్లు ఇప్పటికీ తినడానికి తిండి లేక నిరుపేదలు అలమటిస్తున్నారు. బుక్కెడు బువ్వ కోసం పడరాని కష్టాలు పడుతున్నారు. నిరుపేదలు తిండి దొరకక పస్తులు ఉంటుండగా మరికొంతమంది ధనికులు మాత్రం కడుపునిండా తిన్నా ఎలా అరిగించుకోవాలో తెలియక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందుకే 'లేనోడు తిండికేడిస్తే. ఉన్నోడు అరగక ఏడ్చిండట' అనే నానుడి పుట్టిందేమో బహుశా. ఉన్నోడికి అన్ని ఉంటాయి లేనోడికి ఏమి ఉండవు అన్నట్టుగా చాలా విచిత్రం ఏమిటంటే, పేదలకు అందుబాటులో లేని ప్రభుత్వ రేషన్ కార్డులు ధనికులకు లభిస్తున్నాయి, రేషన్ బియ్యం తినని వారికి రేషన్ కార్డులు ఉంటున్నాయి, నిరుపేదలకు మాత్రం రేషన్ కార్డులు పూర్తి స్థాయిలో అందలేకపోతున్నాయి. ఇది మన దేశంలో పేదలకు జరుగుతున్న అన్యాయం. ఏ ఆపద వచ్చినా నష్టపోయేది పేదలే.

ఆకలితో అలమటించేది పేదలే.. నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారు. పేద పిల్లలకు చదవాలనే కోరిక ఉన్నప్పటికీ వారి తల్లిదండ్రులకు చదివించే స్తోమత ఉండదు. అదే ధనికుల పిల్లలకు చదవాలనే ఆసక్తి లేకున్నా తల్లిదండ్రులు చదువుకోరా బాబు అని ఎంత చెప్పిన చదవడం చేతకాదు. అందుకే ఒక సామెత పుట్టింది ఎద్దున్నోడికి బుద్ధి ఉండదు బుద్ధి ఉన్నోడికి ఎద్దుండదని. డబ్బు లేని వారికి చదువుకోవాలనే కోరిక ఉంటుంది అందుకే డబ్బు లేని వారు కష్టపడి ప్రయోజకులు అవుతారు. జాతీయ స్థాయి సివిల్స్ పరీక్షలలో విజయం సాధించిన వారిలో ఎక్కువ మంది పేద కుటుంబాల నుంచి వచ్చినవారే. పైగా వీరంతా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే కావడం గొప్ప విషయం.

భారతదేశంలో పేద రాష్ట్రాల గురించి నీతి ఆయోగ్ కీలక విషయాలను వెల్లడించింది. బీహార్‌లో సగానికి పైగా పేదలు ఉండగా, కేరళలో ఒక్క శాతం కూడా పేదవారు లేరని వెల్లడించింది. భారతదేశం దశాబ్దాలుగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్నప్పటికీ. దేశంలోని పేదలు ఇంకా పేదలుగా మిగిలిపోతున్నారు. మధ్యతరగతి వారు కూడా పేదలుగా మారుతున్నారు. ధనికులు మాత్రమే ధనవంతులు అవుతున్నారు మరియు కొద్దిమంది మాత్రమే ప్రపంచ కుబేరులు అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పేదలు ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నారనే సందేహం అందరిలోనూ కలగడం సహజం. ఈ సందేహాలకు నీతి ఆయోగ్ తెరదించుతూ షాకింగ్ గణాంకాలు విడుదల చేసింది.


నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం మన దేశంలో అత్యంత పేద రాష్ట్రమైన బీహార్‌లో 52 శాతం మంది పేదలు ఉన్నారు. ఆ రాష్ట్రంలో సగానికి పైగా జనాభా పేదరికంలో మగ్గుతున్నారు. మానసిక ఆరోగ్యం, పాఠశాల విద్య, హాజరు, వంట గ్యాస్ మరియు విద్యుత్ సౌకర్యాలు లేనివారు బీహార్‌లో ఎక్కువ శాతం ఉన్నారు. బీహార్‌లో పోషకాహార లోపం ఉన్నవారి శాతం అత్యధికంగా ఉంది. ఆ తర్వాత జార్ఖండ్ 42.5 శాతం, యూపీ 32 .67 శాతంతో రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. మధ్య ప్రదేశ్‌లో 36.65 శాతం, మేఘాలయలో 32.67 శాతం పేదలు ఉన్నారు.

అతి తక్కువ పేదరికం ఉన్న రాష్ట్రం కేరళ. ఆ రాష్ట్ర మొత్తం జనాభాలో కేవలం 0.71 శాతం మంది మాత్రమే పేదరికంలో ఉన్నారు. అంటే కేరళలో ఒక్క శాతం కూడా పేదలు లేరన్నమాట. పేదలు ఒక శాతం లోపే ఉన్నారు కాబట్టి, ఒక రకంగా చెప్పాలంటే అక్కడి ప్రజలందరికీ గుడ్డ, నీడ కొరత లేదు. తర్వాతి స్థానంలో ఈశాన్య రాష్ట్రం సిక్కిం ఉంది. ఆ తర్వాత దక్షిణాదిలో అతిపెద్ద రాష్ట్రం తమిళనాడు. తమిళనాడులో 4.89 శాతం మంది పేదలు మాత్రమే ఉన్నారు. పంజాబ్‌లో 5.59 శాతం మంది పేదరికంలో ఉన్నారు. మొత్తం రాష్ట్ర జనాభాలో 13.74 శాతం పేదలతో ఈ జాబితాలో తెలంగాణ 18వ స్థానంలో నిలిచింది. ఏపీ 20వ స్థానంతో కాస్త మెరుగ్గా ఉంది. ఆ రాష్ట్రంలో 12.31 శాతం మంది పేదలున్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న వారు తెలంగాణలో 31.10 శాతం కాగా ఏపీలో 26.38 శాతం ఉన్నారు. శిశు మరణాల విషయంలో ఏపీలో 1.82 శాతం, తెలంగాణలో 1.38 శాతం సంభవిస్తున్నాయి.

**పేదరిక నిర్మూలన సాధ్యమేనా?**

యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌లో ఒకటి 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించడం. అయితే, ఆ కాలం ముగిసే సమయానికి, ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువన ఉంటారని జూలై 2019లో సంస్థ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

ప్రస్తుతం మన దేశంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు "పేదలకంటే సంపన్నులకు ఎక్కువ అందుతున్నాయని, అందువల్లే భారతదేశంలో పేదలు పేదలుగానే మగ్గుతున్నారు. ప్రభుత్వాలు ఉచిత పథకాలంటూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదోడి నెత్తిన అధిక భారాన్ని మోపుతున్నారు. ఉచిత పథకాలలో భాగంగా ప్రభుత్వాలు అందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని అనేక నివేదికలు చెబుతున్నాయి. పైగా ప్రజల సొమ్మును ప్రభుత్వాలు దుర్వినియోగం చేయడం వల్ల పేదరికం మరింత పెరిగే అవకాశం ఉండడమే కాక కొందరు రాజకీయ నాయకుల అవినీతి, స్వార్థచింతన కూడా ప్రధాన కారణమవుతున్నాయని చెప్పవచ్చు. దేశంలో అవినీతి అంతమై పేదలకు సరైన మెరుగైన మౌలిక సదుపాయాలు లభించినప్పుడు మాత్రమే పేదరికం నిర్మూలించబడుతుంది.



# న్యూయార్క్‌లో షారుక్ కూతురు..

బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ ముద్దుల కూతురు, నటి సుహానా ఖాన్ న్యూయార్క్‌లో సందడి చేస్తోంది. అక్కడ ఇటీవల దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది సుహానా. ఇందులో సుహానా ఖాన్ చాలా క్యూట్‌గా కనిపిస్తోంది.

షారుక్ ఖాన్ కూతురు బ్యూటిఫుల్ సుహానా ఖాన్ న్యూయార్క్ లో సందడి చేసింది. వివిధ రకాలుగా ఫొటోలు తీసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.


సుహానా ఖాన్ ఈ ఫొటోలో ఎటోవైపు చూస్తూ అందంగా కనిపించింది. ఇందులో ఆమె కళ్లు అందరినీ ఆకర్షిస్తున్నాయి. సుహానా ఖాన్ డిజిటల్ కెమెరాతో మిర్రర్ లో సెల్ఫీ దిగుతూ దర్శనం ఇచ్చింది. వైట్ కలర్ బ్రాలెట్ లో ఎంతో క్యూట్ గా అందంగా కనిపించింది సుహానా ఖాన్.

సుహానా ఖాన్ న్యూయార్క్ లోని ఓ బిల్డింగ్ ముందు ఇలా క్యాప్ పెట్టుకుని క్యూట్ గా కనిపించింది. చిన్న పిల్లలా కనిపిస్తూ ఇచ్చిన పోజుతోపాటు న్యూయార్క్ ను చూపించింది. సుహానా ఖాన్ ఏదో ఆలోచిస్తున్నట్లుగా పోజు ఇచ్చింది. ఒకవైపు తీక్షణంగా చూస్తూ ఫొటోకు పోజు ఇచ్చింది షారుక్ ఖాన్ గారాల కుమార్తె సుహానా ఖఆన్.

బ్యూటిఫుల్ సుహానా ఖాన్ మరింత అందమైన ప్రకృతిని చూపించింది. ఎంతో మనోహరంగా ఉన్న నేచర్ ఫొటోను షేర్ చేసింది సుహానా ఖాన్.

సుహానా ఖాన్ మరోసారి మిర్రర్ లో సెల్ఫీ దిగుతూ కనిపించింది. ఇందులో నార్మల్ మేకప్ తో దర్శనం ఇచ్చింది. కాగా ప్రస్తుతం సుహానా ఖాన్ పిక్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోన్నాయి.








## ధనుష్‌తో ప్రేమ కథ

'యానిమల్' చిత్రంతో బాలీవుడ్ నాయిక త్రిప్తి దిమ్రి జాతకం ఒక్కసారిగా మారిపోయింది. ఆ సినిమా తర్వాత ఈ భామ డేట్స్ కోసం బాలీవుడ్ అగ్ర దర్శకనిర్మాతలు పోటీ పడ్డారు. ప్రస్తుతం త్రిప్తి చేతిలో అరడజనుకుపైగా భారీ చిత్రాలున్నాయి. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకుంది. ధనుష్ నటిస్తున్న 'తేరే ఇష్క్ మే' చిత్రంలో కథానాయికగా త్రిప్తి పేరును ఖరారు చేశారు. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ధనుష్‌ఆనంద్ ఎల్ రాయ్ కాంబినేషన్‌లో వచ్చిన 'రాన్‌జనా' విషాద ప్రేమకథగా ప్రేక్షకుల్ని మెప్పించింది. దాదాపు పదేళ్ల విరామం తర్వాత వీరిద్దరు కలిసి పనిచేస్తుండటంతో 'తేరే ఇష్క్ మే' చిత్రంపై ఇప్పటికే అంచనాలు ఏర్పడ్డాయి. 'రాన్‌జనా' తరహాలోనే వారణాసి నేపథ్య కథాంశంతో 'తేరే ఇష్క్ మే' చిత్రం తెరకెక్కనుందని చెబుతున్నారు. ఈ సినిమాలో ధనుష్ ప్రేమికురాలిగా త్రిప్తి దిమ్రి కనిపించనుంది. అక్టోబర్‌లో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది. త్రిప్తి ద్రిమి నటించిన తాజా చిత్రం 'బ్యాడ్‌న్యూస్' ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

## శ్రీలంకన్ బ్యూటీ జాక్వెలిన్‌కు


### జైలు నుంచి ప్రేమలేఖ రాసిన సుకేశ్..!

రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో నిందితుడు సుకేశ్ చంద్రశేఖర్ మరోసారి బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు మరోసారి ప్రేమ లేఖ రాశాడు. మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ మండోలి జైలులో ఉన్న సుకేశ్ గతంలోనూ జాక్వెలిన్‌కు జైలు నుంచే ప్రేమలేఖలు పంపిన విషయం తెలిసిందే. ఆగస్టు 11న జాక్వెలిన్ ఫెర్నాండేజ్ పుట్టిన రోజు సందర్భంగా వంద మందికి ఐఫోన్ 15ప్రో ఇవ్వనున్నట్లు ప్రకటించాడు. ఇటీవల శ్రీలంకన్ బ్యూటీ కొత్తపాట 'యిమ్మీ యిమ్మీ' పాట బాగుందంటూ లేఖలో అభినందించారు. తన లాయర్ ద్వారా సుకేశ్ మీడియాకు లేఖను విడుదల చేశాడు. తాను ఆ పాటను చాలాసార్లు చూశానని.. దాంతో వంద మందికి ఐఫోన్ 15 ప్రో కానుకగా ఇవ్వనున్నట్లు ప్రకటించాడు. లేఖలో అందంపై ప్రశంసలు కురిపించాడు. సాంగర్ వంద మిలియన్ల వ్యూస్‌ను దాటిందని.. జాక్వెలిన్ బాలీవుడ్‌కి నిజమైన క్వీన్ అంటూ లేఖలో రాసుకొచ్చాడు. ఇదిలా ఉండగా.. రూ.200కోట్ల కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవల బాలీవుడ్ బ్యూటీకి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలుసార్లు ఈడీ విచారించింది. ఈ కేసులో జాక్వెలిన్‌ను నిందితురాలిగా పేర్కొన్నా.. ఈడీ అరెస్టు చేయలేదు. 2022 నవంబర్ 15న కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మనీలాండరింగ్ కేసులో లంకన్ బ్యూటీని ఈడీ పలుమార్లు విచారించడంతో పాటు పలు ఆస్తులను స్వాధీనం చేసుకున్నది. సుకేశ్ నుంచి రూ.7కోట్లకుపైగా విలువైన ఆభరణాలు, వస్తువులను బహుమతిగా ఇచ్చినట్లుగా ఆరోపణలున్నాయి. ఆమెతో పాటు కుటుంబీకులకు అనేక అత్యాధునిక కార్లు, ఖరీదైన బ్యాగులు, బట్టలు, బూట్లు, ఖరీదైన వాచ్‌లను బహుమతిగా ఇచ్చినట్లు ఈడీ ఆరోపించింది. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను జాక్వెలిన్ ఖండించింది. సుకేశ్ తనను మోసం చేసినట్లుగా చెప్పుకొచ్చింది.



## భర్త.. భార్య.. ప్రియురాలు

వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్1, ఎఫ్2 చిత్రాలు భారీ విజయాలను నమోదు చేసుకున్నాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి వీరిద్దరి కలయికలో సినిమా రానుంది. దిల్‌రాజు, శిరీష్ నిర్మాతలు. ఇది ప్రతిష్టాత్మక శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతోన్న 58వ సినిమాకావడం విశేషం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ సినిమా గురించి మేకర్స్ మాట్లాడుతూ 'సినిమా రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో మొదలైంది. ప్యాలెస్‌లో జరుగుతున్న షూటింగ్‌లో మెయిన్ కాస్ట్ పాల్గొంటున్నారు. హీరో, అతని గర్ల్‌ఫ్రెండ్, అనతి ఎక్స్‌లెంట్ వైఫ్.. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్ ఇది. ఇందులో వెంకటేశ్ జోడీగా మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ నటిస్తున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన మేకింగ్ వీడియో వర్కింగ్ ఎట్మాస్పియర్‌ని చూపించింది. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న సినిమా ఇది' అని తెలిపారు. ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్ నరేశ్, వీటీ గణేశ్, మురళీధర్‌గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: భీమ్స్ సిసిరోలియో.





## మైకేల్ జాక్సన్‌తో

### పాట మిస్ అయ్యింది!

ప్రపంచవ్యాప్త సంగీత ప్రియులు ఎంతగానో ఆరాధించే పాప్ రారాజు మైకేల్ జాక్సన్ ఓ భారతీయ సినిమాలో ఆడిపాడితే ఎలా ఉండేది? ఆ ఊహే అద్భుతం కదా? అందుకోసం ప్రయత్నాలు కూడా జరిగాయి. అయితే మైకేల్ జాక్సన్ అకాల మరణంతో ఆ కల సాకారం కాలేకపోయింది. ప్రముఖ సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ ఆ ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ "స్లమ్‌డాగ్ మిలియనీర్' చిత్రానికి ఆస్కార్ గెలుచుకున్న అనంతరం లాస్‌ఏంజిలస్‌లో మైకేల్ జాక్సన్‌ను కలిశా. 'స్లమ్‌డాగ్ మిలియనీర్' మ్యూజిక్ తనకెంతో నచ్చిందని నాతో చెప్పారు. తన పిల్లలను కూడా నాకు పరిచయం చేశారు. ఇండియాకు వచ్చిన తర్వాత మైకేల్ జాక్సన్‌ను కలిసిన విషయాన్ని దర్శకుడు శంకర్‌తో పంచుకున్నా. అప్పుడు ఆయన 'ఎంథిరన్' షూటింగ్‌లో ఉన్నారు. 'మైకేల్ జాక్సన్‌తో మన సినిమాలో ఓ పాట పాడిస్తే ఎలా ఉంటుందో ఆలోచించు. అది సాధ్యమయ్యే పనేనా?' అంటూ శంకర్ నాతో అన్నారు. ఆ మరుసటి రోజే నేను మైకేల్ జాక్సన్‌తో ఫోన్‌లో ఈ విషయాన్ని చెప్పాను. 'మీరు ఏం చెప్పినా నేను చేయడానికి సిద్ధం. మనిద్దరం కలిసి వర్క్ చేద్దాం' అన్నారు. ఇది జరిగిన కొన్ని నెలలకే మైకేల్ జాక్సన్ మరణించారు. దాంతో మేమిద్దరం చేయాల్సిన తమిళ సాంగ్ ఆగిపోయింది' అని ఏఆర్ రెహమాన్ చెప్పారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com